# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 2018)
## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - 2
## పార్టు - ఎ & బి

తరగతి : 10 ] (గరిష్ఠ మార్కులు : 40) [ సమయం : 2-45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నాపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నాపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2-30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

---

మార్కులు : 30 ] పార్ట్ - ఎ [ సమయం : 2-15 ని॥

అవగాహన ప్రతిస్పందన : (32 మార్కులు)

1. ఈ కింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చి రాయండి. 4×1 = 4

అ) వశిష్ఠుని ఆజ్ఞ మేరకు దూతలు భరతశత్రుఘ్నులను తీసుకురావడానికి వెళ్ళారు.

ఆ) తండ్రి అంత్యక్రియలను భరతుడు నిర్వర్తించాడు.

ఇ) మరణించిన దశరథుని దేహాన్ని ఒక తైలద్రోణిలో భద్రపరిచారు.

ఈ) ఏడు రోజులు ప్రయాణం చేసి ఎనిమిదవనాడు భరతశత్రుఘ్నులు అయోధ్య చేరుకున్నారు.

ఈ కింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1 = 4

జీవులకును "మాతృదేవోభవ" యటంచు
శ్రుతులు, స్మృతులు పలికె శుద్ధముగను
మాతృమూర్తి మించు మరి దైవమే లేదు
కాళికాంబ! హంస! కాళికాంబ!

[ Turn Over

ప్రశ్నలు:

2. ఎవరిని మించిన దైవం లేదు

3. 'సురలు – సురులు' ఇటు వంటి పదాలను ప్రాస పదాలు అంటారు. పద్యంలో అటువంటి ప్రాసపదాలు వెతికి రాయండి.

4. ఈ పద్యానికి మకుటం ఏమిటి?

5. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** $4 \times \frac{1}{2} = 2$

అగస్త్య మహాముని ఒకసారి స్వర్గానికి వెళ్ళి 'దేవ గంగ' ను కమండలంలో పట్టుకొని తెచ్చాడు. ఆ కమండలాన్ని ఓ పర్వతం మీద పెట్టి స్నానానికి వెళ్ళాడు. ఇంతలో వినాయకుడు కాకి రూపంలో వచ్చి దాన్ని దొర్లించేశాడు. అందులోని దేవగంగ కావేరి నదిగా మారి ప్రవహించిందని వృత్తాంతం. పశ్చిమకనుమల్లో భాగమైన బ్రహ్మగిరి ప్రాంతమైన "తలకావేరి" కావేరి నది జన్మస్థలం. ఈ నది తూర్పుగా 800 కిలోమీటర్లు ప్రవహించి "పుంపుహార్" దగ్గర బంగాళాఖాతంలో కలుస్తుంది. ప్రతీఏటా సూర్యుడు తులారాశిలో ప్రవేశించినప్పుడు 'తీర్థోద్భవం' అనే ఉత్సవం నిర్వహిస్తారు. ఆ రోజు నదిని పూజిస్తూ భక్తులు పవిత్రస్నానాలు చేస్తారు. అంతేగాక ఈ సంవత్సరంలో కావేరీ పుష్కరాలు రావడం, చాలామంది పవిత్ర స్నానాలుచేయడం ఇంకా విశేషం.

ప్రశ్నలు:

6. ఈ సంవత్సరం ఏ నదికి పుష్కరాలు వచ్చాయి?

7. 'తీర్థోద్భవం' ఉత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

8. కావేరి నదికి పుంపుహార్‌కు గల సంబంధం ఏమిటి?

9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ కింది సంభాషణను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** $4 \times \frac{1}{2} = 2$

వినయ్:- మిత్రమా వలీ! బాగున్నావా!

వలీ :- బాగున్నాను. ఏమిటి? దసరా సెలవులు ఎలా గడిపావు?

వినయ్:- నేను మా బాబాయ్ ఊరు పోలవరం వెళ్ళాను.

వలీ :- మీ బాబాయ్ అక్కడ ఏం చేస్తాడు?

వినయ్:- మా బాబాయ్ పోలవరం ప్రాజెక్టులో ఇంజనీరుగా పనిచేస్తున్నాడు.

[ Contd... 3

వలీ :- అయితే! పోలవరం ప్రాజెక్టు చూశావా?

వినయ్:- ఇంతకు ముందే చూశాను. ఇప్పుడు "పాపికొండలు విజ్ఞాన యాత్ర"కు లాంచీలో వెళ్ళాను.

వలీ :- ఏమిటీ! లాంచీలోనా? రోజంతా పడుతుందా?

వినయ్:- అవును. నేను ఉదయాన్నే 8:00 గ॥లకు లాంచీ ఎక్కాను.

వలీ :- లాంచీలో ప్రయాణిస్తూ ఏమేం చూశావేంటి?

వినయ్ :-పోలవరం ప్రాజెక్టు నిర్మించే ప్రాంతం, ఏనుగుకొండ చూశాను. అలాగే నది మధ్యలో కొండమీద ఉన్న నందీశ్వరుడు గుడి చూశాను.

వలీ :- చూసిన వాటిని గురించి చెప్పడానికి గైడ్‌లు ఎవరన్నా ఉన్నారా?

వినయ్:- ఉన్నారు. అతను మైక్‌లో వివరంగా చెబుతున్నాడు. గండిపోసమ్మ తల్లి దేవాలయం, దగ్గర దిగి కాసేపు ప్రకృతి అందాలు చూసి మళ్ళీ లాంచీ ఎక్కాము.

వలీ :- యాత్ర ముగిసిపోయిందా?

వినయ్:- లేదు. లేదు. స్వాతంత్ర్యసమరయోధుడు అల్లూరి సీతారామరాజు దాడి చేసిన దేవీపట్నం పోలీస్ స్టేషన్, పేరంటాల పల్లి గ్రామాలను చూశాం!

వలీ :- ఆ యాత్రలో నీకు నచ్చిందేమిటి?

వినయ్:- ఒకవైపు ప్రకృతి తల్లి ఒడి, మరొకవైపు గోదావరి సడి, పేరంటాల పల్లి గుడి నన్ను ఆనందాల జడిలో తడిపేశాయి.

వలీ :- నేను ఆ దృశ్యాలను చూడాలని ఉవ్విళ్ళూరుతున్నాను. ఉంటాను మిత్రమా! సెలవు

**ప్రశ్నలు:**

10. వినయ్ ఏ యాత్రకు వెళ్ళాడు?

11. మడి–గడి వంటి పదాలను ప్రాస పదాలు అంటారు. పై సంభాషణలో ప్రాస పదాలను వెతికి రాయండి.

12. గోదావరి నది మధ్యలో ఉన్న కొండమీద ఏ దేవాలయం ఉంది?

13. పై సంభాషణ ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

వ్యక్తీకరణ - సృజనాత్మకత : (18 మార్కులు)

ఈ కింది లఘు సమాధాన ప్రశ్నలకు జవాబులు రాయండి. **2×2 = 4**

14. "రాముణ్ణి వదిలి నేను క్షణమైనా బతకలేను. మా నోములపంట రాముడు" అని విశ్వామిత్రునితో పలికిన దశరథుని పాత్ర స్వభావాన్ని రాయండి.

15. అమ్మా! నువ్వు చెప్పినట్టే చేస్తా. భరతుడంటే నాకు ప్రాణం. అతని పట్టాభిషేకాన్ని గూర్చి నాన్నగారు నాకు చెబితే కాదంటానా? అన్న శ్రీరాముడు ఉత్తమ పితృవాక్య పరిపాలకుడని సమర్థించండి.

**ఈ కింది ఉపవాచక వ్యాసరూప ప్రశ్నకు జవాబు రాయండి.** **1×4 = 4**

16. సీతాపహరణ ఘట్టాన్ని వివరించండి.

**(లేదా)**

మానవ జీవితాలను సంస్కరించగలమహాకావ్యం రామాయణం - సమర్థించండి.

**ఈ కింది సృజనాత్మక వ్యాసరూప ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2×5 = 10**

17. మీ పాఠశాలలో జరిగిన 'పఠనోత్సవాన్ని' వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

**(లేదా)**

భవిష్యత్ తరాల వారికి నీరు అవసరమని. నీటిని జాగ్రత్తగా వాడుకొని, భూగర్భ జలాల పెంపుదలకు అందరూ కృషి చేయాలని తెల్పుతూ కరపత్రం రాయండి.

18. ఒక ప్రముఖ స్త్రీవాద రచయిత్రి మీ పాఠశాల వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనడానికి వస్తున్నారు. వారిని మీరు ఏమి ప్రశ్నించదలచుకున్నారో ఆ ప్రశ్నల జాబితాను రాయండి.

**(లేదా)**

మీ పాఠశాలలో జరుగబోయే 'సృజనోత్సవం'లో మీరు ఏమి ప్రదర్శించనున్నారో సవివరంగా రాయండి.

*

# 32 (A)

## సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 2018)
## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - 2
## పార్టు - బి

తరగతి : 10 ] (మార్కులు : 10) [ సమయం : 30 ని॥

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 13 | 14 - 18 | 19 - 38 | | |
| కేటాయించిన మార్కులు | 32 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : ........................................................................ క్రమ సంఖ్య : ..................................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నాపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

భాషాంశాలు : (10 మార్కులు) $20 \times \frac{1}{2} = 10$

19. ఇప్పుడు నా వృత్తాంతము పరులతో జెప్పికోలును యుక్తముగాదు
(ఆధునిక వచనాన్ని గుర్తించండి) ( )

ఎ) అప్పుడు వృత్తాంతం పరులతో జెప్పుకోవడం యుక్తంకాదు.

బి) ఇప్పుడు నా వృత్తాంతం పరులతో చెప్పుకోవడం యుక్తంకాదు.

సి) ఇప్పుడు నా వృత్తాంతం పరులతో చెప్పుకోవడం యుక్తమే!

డి) ఇప్పుడు మన వృత్తాంతం ఇతరులతో చెప్పుకోరాదు.

20. "మా యాజ్ఞన్ గమనింపవో" (ఆధునిక వచనాన్ని గుర్తించండి) ( )

ఎ) మా ఆజ్ఞను గమనించింది బి) మా ఆజ్ఞను గమనించబడింది

సి) మా ఆజ్ఞను గమనించావా? డి) మా ఆజ్ఞను గమనించావు

[ Turn Over

21. స్త్రీలు చేసిన పోరాటాలను గుర్తించారు (కర్మణి వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) స్త్రీలు చేసిన పోరాటాలు గుర్తించబడలేదు

బి) స్త్రీలు, పోరాటాలు గుర్తింపబడ్డాయి

సి) స్త్రీలచే పోరాటాలు చేయబడ్డాయి

డి) స్త్రీలచే చేయబడిన పోరాటాలు గుర్తింపబడ్డాయి.

22. శివాజీచే స్త్రీలు గౌరవింపబడ్డారు (కర్తరి వాక్యాన్ని గుర్తించండి) ( )

ఎ) శివాజీ స్త్రీలను గౌరవించాడు.

బి) శివాజీని స్త్రీలు గౌరవించారు.

సి) శివాజీ, స్త్రీలు ఒకరినొకరు గౌరవించుకున్నారు.

డి) శివాజీ స్త్రీలచే గౌరవించబడ్డాడు.

23. "నాకిక్కడ వసింపతగదు" అని హిరణ్యకుడు అన్నాడు.(పరోక్ష కథనంలోకి గుర్తించండి) ( )

ఎ) "తనకిక్కడ వసింప తగదని" హిరణ్యకుడు అన్నాడు.

బి) తనకిక్కడ వసింప తగదని హిరణ్యకుడు అన్నాడు.

సి) నేనిక్కడవసించలేనని హిరణ్యకుడు అన్నాడు.

డి) "తానిక్కడ వసింప తగదు" అని హిరణ్యకుడు అన్నాడు.

24. పదహారు పెట్టి గుణించాలని చెల్లి అన్నది (ప్రత్యక్ష కథనంలోకి గుర్తించండి) ( )

ఎ) పదహారు పెట్టి కొనాలని చెల్లి అన్నది.

బి) "పదహారు పెట్టి గుణించకు" అని చెల్లి అన్నది.

సి) "పదహారు పెట్టి గుణిస్తావా?" అన్నది చెల్లి

డి) "పదహారు పెట్టి గుణించాలి" అని చెల్లి అన్నది.

25. "నేను కూడా ఆలోచనలో పడ్డాను" (వ్యతిరేకార్థక వాక్యం గుర్తించండి) ( )

ఎ) నేను కూడా ఆలోచనలో పడతాను

బి) నేను కూడా ఆలోచనలో పడలేదు.

సి) నేను కూడా ఆలోచనలో పడను.

డి) నేను కూడా ఆలోచనలో పడేశాను

[ Contd... 3

26. 'కుప్ప సంవత్సరాదికి నూర్చుకోకూడదు' (వ్యతిరేకార్థక వాక్యం గుర్తించండి) ( )

ఎ) కుప్ప సంవత్సరాదికి నూర్చుకోను

బి) కుప్ప సంవత్సరాదికి నూర్చుకోవచ్చు

సి) కుప్ప సంవత్సరాదికి నూర్చుకుంటావా?

డి) కుప్ప సంవత్సరాదికి నూర్చుకోరాదు

27. కళలు మానవ జీవితంతో పెనవేసుకున్నాయి.

విజ్ఞానం మానవ జీవితంతో పెనవేసుకుంది.

ప్రజ్ఞానం మానవ జీవితంతో పెనవేసుకుంది. (సంయుక్త వాక్యం గుర్తించండి) ( )

ఎ) కళ, విజ్ఞానం, ప్రజ్ఞానం మానవ జీవితంతో పెనవేసుకుంది.

బి) కళ, విజ్ఞానం, ప్రజ్ఞానం, మానవ జీవితంతో పెనవేసుకోలేదు.

సి) కళ, విజ్ఞానం, ప్రజ్ఞానం మానవ జీవితంతో పెనవేసుకోబోతాయి

డి) కళ, విజ్ఞానం, ప్రజ్ఞానం మానవ జీవితంతో పెనవేసుకున్నాయి.

28. ఈ క్రింది వాక్యాలలో సరైన సంశ్లిష్ట వాక్యాన్ని గుర్తించండి. ( )

ఎ) పూలపాదులు, కూరలతోటలు ఉన్నాయి.

బి) అతడు శిరస్సు వంచాడు, నమస్కరించాడు.

సి) చెట్లమీద పాలపిట్టలు, గోరువంకలూ ఉన్నాయి.

డి) అతడు శిరస్సు వంచి నమస్కరించాడు.

29. బాగా <u>చదివితే</u> మార్కులు బాగా వస్తాయి (ఏ క్రియో గుర్తించండి) ( )

ఎ) చేదర్థకం బి) క్త్వార్థం సి) శత్రర్థం డి) మిత్రర్థకం

30. 'శత్రర్థం' అనగా గుర్తించండి ( )

ఎ) భూతకాలిక అసమాపక క్రియ

బి) వర్తమానకాల సమాఫక క్రియ

సి) వర్తమానకాల అసమాపకక్రియ

డి) భూతకాలిక సమాపక క్రియ

31. ఈ కింది వాక్యాలలో సరైన నిషేధార్థక వాక్యాన్ని గుర్తించండి. ( )

ఎ) మీరు అల్లరి చేయవద్దు బి) మీరు అల్లరి చెయ్యండి

సి) మీరు అల్లరి చెయ్యవచ్చు. డి) దయచేసి అల్లరి చేయకండి.

32. 'పుస్తకాలకు అట్టలు వేసుకోవడం' ఈ వాక్యాన్ని విధ్యర్థకంలోనికి మార్చండి. ( )

ఎ) నువ్వుదయచేసి పుస్తకాలకు అట్టలు వేసుకో

బి) పుస్తకాలకు అట్టలు వేసుకో!

సి) నువ్వు పుస్తకాలకు అట్టలు వేసుకోవద్దు.

డి) నువ్వు పుస్తకాలకు అట్టలు వేసుకుంటావా?

**ఈ కింది జాతీయాలకు అర్థాలను వివరించండి.**

33. గుండెలు బరువెక్కడం:

______________________________

______________________________

34. మంత్రాలకు చింతకాయలు రాలడం:

______________________________

______________________________

35. ఉన్నదంతా ఊడ్చుకుపోవడం

______________________________

______________________________

**ఈ కింది పదాలతో సొంత వాక్యాలను రాయండి**

36. పునీతం:

______________________________

______________________________

37. కడుపులు మాడ్చుకొను:

______________________________

______________________________

38. కాలధర్మం చెందడం:

______________________________

______________________________

*